క్లుప్తంగా

సీసీ రోడ్లకు శంకుస్థాపన

ఆగిరిపల్లి: ఆగిరిపల్లిలో సీసీ రోడ్లు, డ్రెయినేజీ నిర్మాణానికి మంత్రి కొలుసు పార్థసారథి శంకుస్థాపన చేశారు. స్థానిక స్టేట్ బ్యాంకు నుంచి వేద పాఠశాల వరకు రూ.50 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు, డ్రెయినేజీ నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు.

బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడికి సన్మానం

ఆగిరిపల్లి: నూజివీడు బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన వడ్లమాను ఎంపీటీసీ సభ్యుడు రాణి మేకల సత్యనారాయణను జెడ్పీటీసీ సభ్యుడు పిన్నిబోయిన వీరబాబు, వైఎస్సార్ సీపీ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ మచ్చా హరిబాబు శాలువాతో ఘనంగా సన్మానించారు. వైఎస్సార్ సీపీ మండల ఉపాధ్యక్షుడు రవిశేఖర్, నాయకులు దాసరి రామారావు, సీహెచ్ శ్రీనివాసరావు, గుండ్ల హనుమంతరావు, లాజరస్, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

3న మామిడి చెట్లకు వేలం

నూజివీడు: పట్టణంలోని మామిడి పరిశోధన స్థానానికి చెందిన 18 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న మామిడి చెట్ల ఫలసాయం విక్రయానికి ఏప్రిల్ 3వ తేదీన మామిడి పరిశోధన స్థానంలో ఉదయం 11 గంటలకు వేలం, టెండర్లు నిర్వహిస్తామని ప్రధాన శాస్త్రవేత్త బొర్రా కనక మహాలక్ష్మి శనివారం తెలిపారు. వేలంలో పాల్గొనదలచిన వారు రూ.10 వేలు డీడీ తీసి ఏప్రిల్ 3వ తేదీ ఉదయం 10 గంటల కల్లా అందజేయాలని చెప్పారు. ఆసక్తిగల వారు వేలంలో పాల్గొనాలని కోరారు.

ఆగిరిపల్లిలో ట్రాఫికర్


స్థానిక యూనియన్ బ్యాంకు సమీపంలో నిలిచిన ట్రాఫిక్

- రోడ్డుపైనే అడ్డదిడ్డంగా వాహనాల పార్కింగ్
- ఉదయం, సాయంత్రం వేళల్లో ట్రాఫిక్ జాం

ఆగిరిపల్లి: మండల కేంద్రమైన ఆగిరిపల్లిలో ట్రాఫిక్ సమస్య రోజురోజుకు పెరిగిపోతోంది. రోడ్లపైనే వ్యాపారాలు చేయడం, వాహనాలను నిలుపుదల చేయడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. చుట్టుపక్కల గ్రామాల వారు పనుల నిమిత్తం ఆగిరిపల్లికి రావడంతో వాహనాల రద్దీ ఏర్పడుతోంది. ఉదయం, సాయంత్రం వేళల్లో స్కూల్, కాలేజీ బస్సుల హడావుడి ఎక్కువగా ఉండటంతో ట్రాఫిక్ సమస్యలు ఎదురవుతున్నాయి. సమస్యను పట్టించుకోవాల్సిన పోలీస్ అధికారులు అంటీముట్టనట్లుగా ఉంటున్నారని ప్రజలు విమర్శిస్తున్నారు. స్టేట్ బ్యాంకు నుంచి బస్టాండ్ వరకు నిత్యం వాహనాలతో రద్దీగా ఉంటుంది. ఈ రహదారులలో బ్యాంకులు ఉండడంతో బ్యాంకు పనుల నిమిత్తం వచ్చే ఖాతాదారులు ద్విచక్ర వాహనాలను రోడ్డుపైనే నిలుపుదల చేస్తున్నారు. టిఫిన్, బిర్యానీ హోటల్‌లు, కూరగాయల దుకాణాలు నిర్వహించేవారు రోడ్లపై వ్యాపారం చేయడం వల్ల ట్రాఫిక్ రద్దీ ఎక్కువగా ఉంటుంది. వన్ వే నిబంధన పట్టించుకోవడం లేదు. విజయవాడ నుంచి వచ్చే వాహనాలు, ఆర్టీసీ బస్సులు, బ్రాహ్మణ బజార్ నుంచి వెళ్లాల్సి ఉండగా ఆ నిబంధనను కూడా పట్టించుకోవడం లేదు. అధికారులు స్పందించి ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

రోడ్లను విస్తరించాలి



వాహనాల రాకపోకలకు తగ్గట్లు రోడ్ల అభివృద్ధి లేదు. రోడ్లకు ఇరువైపులా ఆక్రమణలతో కుంచించుకుపోయాయి. నిత్యం ట్రాఫిక్ సమస్యతో అల్లాడిపోతున్నారు. దుకాణదారులు, ఇతర వ్యాపారులు రోడ్లకు ఇరువైపులా ఆక్రమించడంతోపాటు డ్రెయినేజీలు పూడ్చి అరుగులు కట్టారు. దీంతో ట్రాఫిక్ సమస్య జఠిలంగా మారింది. అధికారులు, పోలీసులు స్పందించి ఆక్రమణలు తొలగించి ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా చూడాలి.

– సత్తు కోటేశ్వరరావు, సీపీఎం సీనియర్ నేత, ఆగిరిపల్లి

అధికారులు స్పందించాలి



పిల్లలను స్కూలుకు తీసుకెళ్లేటప్పుడు ఇబ్బంది పడుతున్నాం. ముఖ్యంగా వాహనాలు రోడ్లపై పార్కింగ్ చేయడంతో ట్రాఫిక్ జాం అవుతోంది. స్టేట్ బ్యాంకు వద్ద ద్విచక్ర వాహనదారులు రోడ్లపైనే వాహనాలు నిలిపివేయడంతో ట్రాఫిక్ నిలిచిపోతోంది. అధికారులు దీనిపై దృష్టి సారించాలి.

– గోపాలకృష్ణ, ఆగిరిపల్లి

మొక్కుబడిగా సాగర్ జలాల విడుదల



చాట్రాయి: మండలంలోని వేంపాడు మేజర్ ద్వారా సాగర్ జలాలు మొక్కుబడిగా విడుదల చేశారు. రబీలో సాగుచేసిన వరి, మొక్కజొన్న చివరి దశలో ఉండగా విడుదల చేసిన సాగర్ జలాలు ఈ పంటలకు ఉపయోగపడని పరిస్థితి నెలకొంది. చెరువుల్లో నీరు ఉంటే భూగర్భ జలాలు పెరిగి వేసవిలో తాగు నీటి ఇబ్బందులు ఎదురయ్యే పరిస్థితి ఉండేది కాదని ప్రజలు అంటున్నారు. మూడు రోజుల కిందట ఎన్టీఆర్ జిల్లా కలగర రామచంద్రపురం రెగ్యులేటర్ నుంచి వేంపాడు మేజర్‌కు సాగర్ జలాలు విడుదల చేశారు. మొక్కుబడిగా విడుదల చేసిన నీరు చాట్రాయి పెద్ద చెరువు వద్దకు మాత్రమే చేరుకున్నాయి. దీంతో చివరి దశలో ఉన్న పంటలకు కనీసం వారం రోజుల పాటు సాగు నీరందుతుందని ఎదురు చూశామని శనివారం నీటి సరఫరా నిలిపి వేయడంతో పంటలు ఎండిపోయే పరిస్థితిలో ఉన్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

చట్టాలపై అవగాహన అవసరం

నూజివీడు: విద్యార్థి దశ నుంచే బాలికలు చట్టాల పట్ల అవగాహన పెంచుకోవాలని సీనియర్ సివిల్ జడ్జి షేక్ పెదఖాసిం అన్నారు. మండలంలోని యనమదల జెడ్పీ హైస్కూల్‌లో శనివారం మండల న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. జడ్జి మాట్లాడుతూ బాలికలు, మహిళల రక్షణ కోసం ప్రభుత్వాలు అనేక చట్టాలు చేశాయన్నారు. బాల్య వివాహాల నిరోధక చట్టం, పిల్లల సంరక్షణ, రక్షణ చట్టం, పిల్లల అక్రమ రవాణా నిరోధక చట్టం, గృహ హింస నిరోధక చట్టం, వరకట్న నిషేధ చట్టం తదితర అనేక చట్టాలు ఉన్నాయన్నారు. వీటి గురించి బాలికలతో పాటు ప్రతి ఒక్కరూ తెలుసుకొని అవగాహన పెంచుకోవాలన్నారు. కార్యక్రమంలో న్యాయవాదులు ఇందుపల్లి సత్యప్రకాష్, గోపీనాథ్, హెచ్ఎం నాగరాజు, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎక్సైజ్ పాత నేరస్తుల బైండోవర్

నూజివీడు: మండలంలోని సిద్ధార్థ నగర్, పోతురెడ్డిపల్లికి చెందిన 21 మంది ఎక్సైజ్ పాత నేరస్తులను ఎక్సైజ్ సీఐ ఎ. మస్తానయ్య శనివారం తహసీల్దార్ బీవీ సుబ్బారావు వద్ద హాజరుపరిచి బైండోవర్ చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ బైండోవర్ ఏడాది పాటు అమలులో ఉంటుందని, బైండోవర్ చేసిన తరువాత ఎక్సైజ్ నేరాలకు పాల్పడితే రూ.లక్ష జరిమానా విధించడంతో పాటు ప్రభుత్వ పథకాలేవీ వర్తించకుండా చర్యలు తీసుకుంటామని చెప్పారు.

వ్యవసాయ సొసైటీ మాజీ అధ్యక్షుడి మృతి

ముసునూరు: ముసునూరు వ్యవసాయ సొసైటీ మాజీ అధ్యక్షుడు, వైఎస్సార్ సీపీ యువనేత మానికల శ్రీనివాసరావు(43) అనారోగ్యంతో మృతి చెందారు. గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న అయనను కుటుంబ సభ్యులు వారం రోజుల కిందట విజయవాడలోని ఓ ఆస్పత్రిలో చేర్చారు. అక్కడ చికిత్స పొందుతూ శనివారం మృతి చెందినట్లు బంధువులు తెలిపారు. ఆయన మృతదేహాన్ని మండల, నియోజకవర్గ పార్టీ నేతలు, గ్రామస్తులు సందర్శించి నివాళులర్పించారు.

త్రివిధ స్కూల్‌లో ఉగాది ఉత్సవాలు



నూజివీడు: ఉగాది ఉత్సవాలను పట్టణంలోని త్రివిధ హైస్కూల్‌లో శనివారం ఉత్సాహ పూరిత వాతావరణంలో నిర్వహించారు. చిన్న పిల్లలు సంప్రదాయ వస్త్రధారణతో సందడి చేశారు. పాఠశాల ఆవరణను మామిడి తోరణాలతో అందంగా అలంకరించారు. నూతన తెలుగు సంవత్సరాది గురించి పలువురు ఉపాధ్యాయలు పిల్లలకు వివరించారు. విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ప్రిన్సిపాల్ శ్రీనివాస్ శుభాకాంక్షలు తెలిపారు.

సెలవు రోజుల్లోనూ ఆస్తి పన్ను చెల్లించవచ్చు

నూజివీడు: మున్సిపాలిటీ పరిధిలోని ఆస్తి పన్ను, ఖాళీ స్థలాల పన్ను, నీటి కుళాయి పన్ను చెల్లింపునకు సెలవుదినాలైన ఈ నెల 30, 31 తేదీల్లో కూడా మున్సిపల్ కార్యాలయంలో పన్ను కట్టించుకునే ప్రత్యేక కౌంటర్లు పనిచేస్తాయని మున్సిపల్ కమిషనర్ ఆర్.వెంకట రామిరెడ్డి శనివారం తెలిపారు. ఉదయం 6 నుంచి రాత్రి 9 గంటల వరకు ప్రత్యేక కౌంటర్లు పనిచేస్తాయని చెప్పారు. ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

పరీక్ష కేంద్రం తనిఖీ

ముసునూరు: మండలంలో 82 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షకు హాజరయ్యారని ఎంఈఓ బీవీఎస్ సుబ్బారావు తెలిపారు. ముసునూరు పరీక్షా కేంద్రంలో శనివారం ఒకేషనల్ పరీక్ష ప్రశాంతంగా జరిగింది. తహసీల్దార్ కె.రాజ్‌కుమార్ పరీక్షా కేంద్రంలో తనిఖీ చేశారు.

క్లుప్తంగా

4న ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా

మైలవరం: మైలవరం డాక్టర్ లకిరెడ్డి హనిమిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో ఏప్రిల్ 4న జాబ్ మేళా నిర్వహిస్తామని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఇళ్ల రవి శనివారం తెలిపారు. ఎస్ఎస్‌సీ, ఇంటర్ మీడియెట్, ఫార్మసీ అర్హత కలిగిన అభ్యర్థులు అర్హులన్నారు. జాబ్ మేళాలో 25 కంపెనీల ప్రతినిధులు పాల్గొంటారని చెప్పారు. అభ్యర్థులు https://tinyuri.com/jobmelamyavaramలో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని నైపుణ్యాభివృ సంస్థ అధికారి ఎస్. శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్ డాక్టర్ రవి తెలిపారు. ఇతర వివరాలకు సెల్ 99888 53355, 99660 90377 నంబర్‌సను సంప్రదించాలన్నారు.

ప్రకృతి వ్యవసాయంతో అధిక దిగుబడులు

కేతనకొండ(ఇబ్రహీంపట్నం): ప్రకృతి వ్యవసాయంతో అధిక దిగుబడులు సాధించవచ్చని వ్యవసాయ శాఖాధికారి డి.శైలజ అన్నారు. కేతనకొండ గ్రామంలో ఆంధ్రప్రదేశ్ కమ్యూనిటీ మేనేజ్ నేచురల్ ఫార్మింగ్‌లో భాగంగా ప్రకృతి వ్యవసాయంపై శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ నేలను ఎప్పుడూ ఏదో ఒక పంటతో కప్పి ఉంచాలన్నారు. 30 రకాల ధాన్యాలు కలిగిన ప్రీమాన్ సూన్ డ్రైసోయింగ్ ధాన్యాలు చల్లుకోవాలని చెప్పారు. 13 కిలోల ప్యాకెట్ ధర రూ.1000 అన్నారు. ఏపీఎం శోభన్‌బాబు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఇళ్ల వద్ద న్యూట్రిషియన్ కిచెన్ గార్డెన్‌లు పెంచుకోవాలని చెప్పారు. వెలుగు సీసీ రామారావు తదితరులు పాల్గొన్నారు.

ఆగిరిపల్లిలో ట్రాఫికర్



స్థానిక యూనియన్ బ్యాంకు సమీపంలో నిలిచిన ట్రాఫిక్

- రోడ్డుపైనే అడ్డదిడ్డంగా వాహనాల పార్కింగ్
- ఉదయం, సాయంత్రం వేళల్లో ట్రాఫిక్ జాం

ఆగిరిపల్లి: మండల కేంద్రమైన ఆగిరిపల్లిలో ట్రాఫిక్ సమస్య రోజురోజుకు పెరిగిపోతోంది. రోడ్లపైనే వ్యాపారాలు చేయడం, వాహనాలను నిలుపుదల చేయడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. చుట్టుపక్కల గ్రామాల వారు పనుల నిమిత్తం ఆగిరిపల్లికి రావడంతో వాహనాల రద్దీ ఏర్పడుతోంది. ఉదయం, సాయంత్రం వేళల్లో స్కూల్, కాలేజీ బస్సుల హడావుడి ఎక్కువగా ఉండటంతో ట్రాఫిక్ సమస్యలు ఎదురవుతున్నాయి. సమస్యను పట్టించుకోవాల్సిన పోలీస్ అధికారులు అంటీముట్టనట్లుగా ఉంటున్నారని ప్రజలు విమర్శిస్తున్నారు. స్టేట్ బ్యాంకు నుంచి బస్టాండ్ వరకు నిత్యం వాహనాలతో రద్దీగా ఉంటుంది. ఈ రహదారులలో బ్యాంకులు ఉండడంతో బ్యాంకు పనుల నిమిత్తం వచ్చే ఖాతాదారులు ద్విచక్ర వాహనాలను రోడ్డుపైనే నిలుపుదల చేస్తున్నారు. టిఫిన్, బిర్యానీ హోటల్‌లు, కూరగాయల దుకాణాలు నిర్వహించేవారు రోడ్లపై వ్యాపారం చేయడం వల్ల ట్రాఫిక్ రద్దీ ఎక్కువగా ఉంటోంది. వన్ వే నిబంధనలు పట్టించుకోవడం లేదు. విజయవాడ నుంచి వచ్చే వాహనాలు, ఆర్టీసీ బస్సులు, బ్రాహ్మణ బజార్ నుంచి వెళ్లాల్సి ఉండగా ఆ నిబంధనను కూడా పట్టించుకోవడం లేదు. అధికారులు స్పందించి ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

రోడ్లను విస్తరించాలి



వాహనాల రాకపోకలకు తగ్గట్లు రోడ్ల అభివృద్ధి లేదు. రోడ్లకు ఇరువైపులా ఆక్రమణలతో కుంచించుకుపోయాయి. నిత్యం ట్రాఫిక్ సమస్యతో ప్రజలు అల్లాడిపోతున్నారు. దుకాణదారులు, ఇతర వ్యాపారులు రోడ్లకు ఇరువైపులా ఆక్రమించడంతోపాటు డ్రైయినేజీలు పూడ్చి అరుగులు కట్టారు. దీంతో ట్రాఫిక్ సమస్య జటిలంగా మారింది. అధికారులు, పోలీసులు స్పందించి ఆక్రమణలు తొలగించి ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా చూడాలి.

– సత్తు కోటేశ్వరరావు, సీపీఎం సీనియర్ నేత, ఆగిరిపల్లి

అధికారులు స్పందించాలి



పిల్లలను స్కూలుకు తీసుకెళ్లేటప్పుడు ఇబ్బంది పడుతున్నాం. ముఖ్యంగా వాహనాలు రోడ్లపై పార్కింగ్ చేయడంతో ట్రాఫిక్ జాం అవుతోంది. స్టేట్ బ్యాంకు వద్ద ద్విచక్ర వాహనదారులు రోడ్లపైనే వాహనాలు నిలిపివేయడంతో ట్రాఫిక్ నిలిచిపోతోంది. అధికారులు దీనిపై దృష్టి సారించాలి.

– గోపాలకృష్ణ, ఆగిరిపల్లి

అనుబంధ విభాగాల అధ్యక్షులకు అభినందన



ఇబ్రహీంపట్నం:మైలవరం నియోజకవర్గంలో వివిధ విభాగాలకు నియమితులైన వారిని మాజీ మంత్రి జోగి రమేష్ శనివారం అభినందించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి మిక్కిలి శరభయ్య, నియోజకవర్గ మహిళా విభాగం అధ్యక్షురాలు గోగులమూడి రాణి, బీసీ సెల్ అధ్యక్షుడు కుంచం జయరాజు, ఎస్సీ సెల్ అధ్యక్షుడు నల్లమోతు కరుణ దయాకర్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు బాజావత్ బాలాజీ నాయక్, క్రిస్టియన్ మైనార్టీ సెల్ అధ్యక్షుడు మండే చంద్రశేఖర్‌బాబు, మున్సిపల్ వింగ్ అధ్యక్షుడు కోమటి కోటేశ్వరరావు, డాక్టర్స్ వింగ్ అధ్యక్షుడు కోలకాని శ్రీనివాసరావు, చేనేత విభాగం అధ్యక్షురాలు బట్టు లక్ష్మి మర్యాదపూర్వకంగా మాజీ మంత్రి జోగి రమేష్‌ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. శాలువా, పుష్ప గుచ్ఛాలతో వారిని ఆయన సత్కరించారు. పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు.

విద్యాసంస్థల్లో ఉగాది సంబరాలు

తిరువూరు: ఉగాది పర్వదిన వేడుకలను ముందస్తుగా స్థానిక శ్రీనిధి స్కూల్లో శనివారం నిర్వహించారు. ఉగాది ప్రాశస్త్యాన్ని పాఠశాల ప్రిన్సిపాల్ వెంకట నారాయణ విద్యార్థులకు వివరించారు. తెలుగు సంవత్సరాది నాడు షడ్రుచులతో కూడిన ఉగాది పచ్చడి తప్పక తీసుకోవాలని సూచించారు. తెలుగు మాసాలు, వాటి ప్రత్యేకతలను వివరించారు. అనంతరం విద్యార్థులు సంప్రదాయ నృత్యాలు చేశారు.

మైలవరం శ్రీలీలావతి స్కూల్‌లో..

మైలవరం: మైలవరంలోని శ్రీ లీలావతి గిరిజన పాఠశాలలో ఉగాది వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఉడతా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ పండుగ ప్రాధాన్యతను వివరించారు. విద్యార్థులు తెలుగు సంప్రదాయం ఉట్టిపడేలా వివిధ వేషధారణలతో అకట్టుకున్నారు. ఉగాది పచ్చడి తయారు చేసి ఉపాధ్యాయులు, విద్యార్థులు స్వీకరించారు. కార్యక్రమంలో పాఠశాల కార్యదర్శి జంజనం రాధాకుమారి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అలరించిన కవి సమ్మేళనం



తిరువూరు: శ్రీవిశ్వావసు ఉగాది నామ సంవత్సరం సందర్భంగా శనివారం రాత్రి స్థానిక శాఖా గ్రంథాలయంలో తిరువూరు రచయితల సంఘం ఆధ్వర్యంలో కవి సమ్మేళనం జరిగింది. ఉగాది ప్రాముఖ్యతను వివరిస్తూ, తెలుగు సంవత్సరాదికి స్వాగతం పలుకుతూ పలువురు వర్ధమాన కవులు తమ కవితలు చదివి వినిపించారు. అభ్యుదయ రచయితల సంఘ జిల్లా మాజీ అధ్యక్షుడు పసుపులేటి వెంకయ్య, రచయితల సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఉయ్యూరు అనసూయ, రేపాక రఘునందన్, సభ్యులు తోట ఉమామహేశ్వరరావు, గుళ్లపల్లి చినబాబు, వజ్రాల ఇందిర, భరతకుమారి, దారా సత్యదీప్తి, రాధారాణి, శంకరాచారి, నారాయణపురపు కుమార్, నందూరి అనురాధ తదితరులు కవిసమ్మేళనంలో పాల్గొన్నారు.

ఇరువురికి ఉగాది పురస్కారాలు

తిరువూరు రచయితల సంఘం ఆధ్వర్యంలో ఇరువురు రచయితలకు పురస్కారాలు ప్రదానం చేశారు. వ్యాస రచయిత మందడపు రాంప్రదీప్, ప్రముఖ కవి దాకరపు బాబూరావులకు జాతీయ ప్రతిభా సేవా పురస్కారాలను సంఘ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అనసూయ, రఘునందన్ అందజేశారు.

సారా తయారీ వీడితే ప్రత్యామ్నాయ ఉపాధి

తిరువూరు: సారా తయారీ మానేసిన వారికి ప్రత్యామ్నాయ జీవనోపాధి కల్పిస్తామని తిరువూరు ఎక్సైజ్ సీఐ శ్రీనివాస్ అన్నారు. శనివారం నవోదయం కార్యక్రమంలో భాగంగా విస్సన్నపేట మండలం వేమిరెడ్డిపల్లి, ఎ.కొండూరు మండలం రేపూడి తండా, చీమలపాడు గ్రామాల్లో అవగాహనా కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామ కమిటీలు, గ్రామ పెద్దలతో నిర్వహించే నవోదయం కార్యక్రమంతో పలువురు పాత నేరస్తులు పరివర్తన పొందారని సీఐ చెప్పారు. విస్సన్నపేట మండలం కొండపర్వలో మాలవత్ రాజీ అనే మహిళ రెండు లీటర్ల సారా కలిగివున్నట్లు గుర్తించి కేసు నమోదు చేశామని చెప్పారు. కార్యక్రమాల్లో ఎక్సైజ్ ఎస్ఐలు వెంకటకుమార్, కృష్ణవేణి, సిబ్బంది పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన అవసరం

నూజివీడు: విద్యార్థి దశ నుంచే బాలికలు చట్టాలపై అవగాహన పెంచుకోవాలని సీనియర్ సివిల్ జడ్జి షేక్ పెదఖాసిం అన్నారు. యనమదల జెడ్పీ హైస్కూల్‌లో శనివారం మండల న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. జడ్జి మాట్లాడుతూ బాలికలు, మహిళల రక్షణ కోసం ప్రభుత్వాలు అనేక చట్టాలు చేశాయన్నారు. పలు చట్టాలను వివరించారు. కార్యక్రమంలో న్యాయవాదులు ఇందుపల్లి సత్యప్రకాష్, గోపీనాథ్, హెచ్ఎం నాగరాజు, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.